ఆదరించి గెలిపించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

వాజేడు, నవంబర్ 11 : ఒక్కసారి ఆదరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి తాతా మధుసూదన్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టేకులగూడెం, కృష్ణాపురం, చంద్రుపట్ల, పేరూరు, ధర్మవరం, అయ్యవారిపేట, చింతూరు తదితర గ్రామల్లో ఓటర్లను అభ్యర్థించారు. వెంకట్రావుకు ప్రజలు అడుగడుగునా నీరాజనం పలికారు. కోలాటాలు, డప్పు వాయిద్యాల నడుమ ప్రచారం ముమ్మరంగా సాగింది. కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

వాజేడు మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న తెల్లం వెంకట్రావు, తాతా మధు, బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

చర్ల, నవంబర్ 11 : భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు సమక్షంలో ఇతరపార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లోకి భారీగా వచ్చి చేరుతున్నారు. చర్ల మండలంలో శుక్రవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇందల రమేశ్, ఇందల బుచ్చిబాబు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితోపాటు మండల కాంగ్రెస్ యువజన నాయకుడు అలవాల మహేశ్ నాయుడు, సీపీఎంకు చెందిన సర్పంచ్ కల్లూరి సమ్మక్క, సీపీఐకి చెందిన కలివేరు సర్పంచ్ శ్యామల పద్మ, పలువురు కార్యకర్తలు సైతం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి తెల్లం వెంకట్రావు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బోదెబోయిన బుచ్చయ్య, పార్టీ సీనియర్ నాయకుడు మానె రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సోయం రాజారావు, పోలిన లంకరాజు, ఎంపీపీ గీద కోదండరామయ్య, ప్రచార కార్యదర్శి కొటేరు శ్రీనివాస రెడ్డి, కుదునూరు సర్పంచ్ కుంజా కమల, సోమిడి నరసింహారావు, మీడియా ఇన్చార్జి పంజారాజు పాల్గొన్నారు.

తెల్లం వెంకట్రావును గెలిపించండి

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 11 : భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. విద్యావంతుడు, ప్రముఖ వైద్యుడు వెంకట్రావును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధికార ప్రతినిధి డర్రా దామోదర్, బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి పిల్లారశెట్టి మురళి, ముస్తఫా ఉన్నారు.

వెంకటాపురం : ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

దుమ్ముగూడెం, నవంబర్ 11 : మండల పరిధిలోని ములకలపాడు, మహాదేవపురం గ్రామాల్లో బీఆర్ఎస్ మండల కార్యదర్శి కణితి రాముడు ఆధ్వర్యంలో శనివారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మండల అభివృద్ధితోపాటు ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే స్థానికుడైన ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పాలనలో 10 ఏళ్లలో జరిగిందని, ప్రజలందరూ బీఆర్ఎస్‌కు మద్దతు పలకాలని కోరారు. ప్రభుత్వ పథకాలతోపాటు మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు తెల్లం గెలుపు కోసం శక్తివంచన లేకుండా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి ఎండీ జానీపాషా, రాము, గంగరాజు పాల్గొన్నారు.

పార్టీలో చేరినవారికి బీఆర్ఎస్ కండువా కప్పుతున్న వెంకట్రావు

గత 55 ఏళ్లలో జరగని అభివృద్ధి బీఆర్ఎస్ దుమ్ముగూడెం : ములకపాడులో ప్రచారంలో పాల్గొన్న కణితి రాముడు

వెంకటాపురంలో బీజేపీకి భారీ షాక్

బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీపీ సతీశ్

మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఎంపీపీ చెరుకూరి సతీశ్

వెంకటాపురం(నూగూరు), నవంబర్ 11 : వెంకటాపురం మండలంలో బీజేపీకి భారీ షాక్ తగిలింది. తెలంగాణ బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వెంకటాపురం ఎంపీపీ చెరుకూరి సతీశ్‌కుమార్ పార్టీకి శనివారం రాజీనామా చేశారు. ఖమ్మం ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ భద్రాచలం ఎన్నికల ఇన్చార్జి తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సతీశ్‌కి కేటీఆర్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

నేడు నరక చతుర్ధశి వేడుకలు

భద్రాచలం, నవంబర్ 11 : భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం నరక చతుర్ధశి వేడుకలను జరుపనున్నారు. తెల్లవారుజామున 3గంటలకు ఆలయ తలుపులు తెరిచి, ఆలయ శుద్ధి నిర్వహించి 3: 30 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ జరుపుతారు. అనంతరం గోదావరి ఒడ్డునుంచి తీర్థపు బిందెను తీసుకొని వస్తారు. 4గంటలకు విశ్వక్సేన ఆరాధన, భగవత్ పుణ్యాహవాచన, పంచ దీపారాధన, మంగళస్నానాలు, మంగళ హారతులు, మూలవరులకు తైలకా పూజ నిర్వహిస్తారు. పంచామృతాలతో స్వామివారికి అభిషేకం జరుపనున్నారు. పంచదీపాలను లక్ష్మీతాయారమ్మవారి సన్నిధి, భద్రుని కోవెలలో గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న స్వామివారికి, బలిపీఠం వద్ద, ఆండాళ్ సన్నిధియందు ఐదు దీపాలను ఉంచుతారు. సాయంత్రం 6 గంటలకు స్వామివారికి దర్బార్ సేవ నిర్వహించిన పిమ్మట తాతగుడి సెంటర్ వరకు తిరువీధి సేవ జరుపనున్నారు.

15న ఉచిత కంటి వైద్య శిబిరం

భద్రాచలం, నవంబర్ 11 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కూనవరం రోడ్డులో పెన్షనర్ల సంఘం కార్యాలయంలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు జీ భూషణరావు శనివారం ప్రకటనలో కోరారు. హైదరాబాద్‌లోని మెడివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి, కంటిలో శుక్లాలు ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని పేర్కొన్నారు. శస్త్రచికిత్స చేయించుకున్న వారికి భోజనం, వసతితోపాటు రవాణా సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. హెల్త్‌కార్డును వెంట తీసుకురావాలని సూచించారు.

చంద్రమోహన్ మృతిపట్ల సంతాపం

దుమ్ముగూడెం, నవంబర్ 11 : ప్రముఖ నటుడు చంద్రమోహన్ మృతిపట్ల మండల కేంద్రమైన లక్ష్మీనగరానికి చెందిన కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి శనివారం సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రమోహన్ ఎన్నో కుటుంబ కథాచిత్రాలతో ప్రజలను మైమరిపించారని, ఆయన నటన, అభినయం చిరకాలం గుర్తుండిపోతుందన్నారు. సంతాపం తెలిపిన వారిలో కల్చరల్ కమిటీ సభ్యుడు కర్రి శివకుమార్, ఫొటోగ్రాఫర్ పిలకా నాగేశ్వరరావు, గ్రామస్తులు ఉన్నారు.

ముగిసిన ధ్యాన శిక్షణ

వెంకట్ గురూజీని సత్కరిస్తున్న ప్రముఖులు

భద్రాచలం, నవంబర్ 11 : భద్రాచలం పట్టణంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో ఐదురోజులుగా నిర్వహిస్తున్న సుదర్శన క్రియ, భస్త్రిక ప్రాణాయామం, మెడిటేషన్ శిక్షణ శనివారంతో ముగిసింది. శిక్షణ ఇచ్చిన ఖమ్మంవాసి వెంకట్ గురూజీని పట్టణ ప్రముఖులు మెడిలైఫ్ ఫార్మసిస్ట్ నాగేంద్ర, మునాఫ్, లయన్ గాదె మాధవరెడ్డి సత్కరించారు. శిక్షణ తీసుకున్న సోంపాక సీత, దుర్గాభవాని, శ్వేత, శ్రీనివాస్, వెంకట్, రాజమణి మాట్లాడుతూ శిక్షణ ద్వారా ఎంతో ఆనందం, మంచి అనుభూతి, ఆరోగ్యాన్ని పొందామన్నారు.

సీతారాములకు నిత్య కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

రామయ్యకు స్వర్ణ తులసి పూజలు

భద్రాచలం, నవంబర్ 11 : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శనివారం అంతరాలయంలోని మూలవరులకు స్వర్ణ తులసి పూజలు చేశారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులు పరవశించిపోయారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య పూజలు, నిత్య హోమాలు, నిత్య బలిహరణం జరిపారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకొచ్చి శాస్త్రోక్తంగా నిత్య కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

ఉంజిపల్లిలో ఆదివాసీలతో మాట్లాడుతున్న సీఐ రాజగోపాల్

చర్ల, నవంబర్ 11 : మావోయిస్టుల ప్రభావిత అటవీగ్రామాల్లో ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో ఉపయోగించుకునేందుకు అధికార యంత్రాంగం అన్నిరకాల చర్యలు చేపట్టింది. రెవెన్యూ, పోలీసులు అధికారులు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 30వ తేదీన పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు సీఐ రాజగోపాల్ తెలిపారు. ఎన్నికల సమయంలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం తెలియజేయాలని కోరారు. మారుమూల గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 36 పోలింగ్ బూత్‌ల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తహసీల్దార్ రామకృష్ణ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.